చిన్నకథ

ప్రతిబింబాలు

సాయంత్రం చల్లని గాలిలో, ఆరుబయట చదరంగం పరుచుకు కూర్చున్నాను ప్రకాశం, రాఘవరావు కోసం యెదురు చూస్తూ.

మేం ముగ్గురం ప్రాణస్నేహితులమనే చెప్పాలి. అనలు మేం ముగ్గురం స్కూలుఫైనలు దాకా ఒకే హైస్కూలులో చదువుకున్నాం. అందరూనూ మా ముగ్గుర్ని చూసి "ఎందులో తిరిగినా వీళ్ళు ముగ్గురు కిట్టుకిట్టుకునే దిగుతారల్లేవుండి" అంటూ యీర్ష్య పడేవారు. పరీక్షలకి మేం ముగ్గురం కలిసే పుస్తకాలని నమిలేవాళ్ళం. ఏ సినిమాకి పోయినా, హోటలుకిపోయినా ముగ్గురం కలిసే వెళ్ళేవాళ్ళం. అనలు ఎక్కడైనా మా ముగ్గురిలో ఒకడు కనిపించాడంటే మిగతా యిద్దరూ అక్కడ ఉంటామనే సిద్ధాంతం.

ఇప్పుడు రాఘవరావు, ప్రకాశం ఒకే ఆఫీసులో పనిచేస్తున్నారు. హైస్కూలు చదువయింతర్వాత వాళ్ళిద్దరూ ఒకే సారి సర్వీస్ కమిషన్‌కి యెపిరయి తాలూకాఆఫీసులో ఉద్యోగం సంపాదించారు. నేను బి. ఎ. దాకా వెంగళెట్టి ఏ ఉద్యోగం లేకుండా యింటో కూర్చున్నాను. రోజూ సాయంత్రం, ఆఫీసు పదిలాక వాళ్ళిద్దరూ మా యింటికి వచ్చి చీకటి పడేదాకా బాతాఖానీతోనో లేక చదరంగంతోనో కాలం గడుపుతూంటారు.

ఈవేళ ఇంకా రాఘవరావు రాలేదేమో అని ఆలోచిస్తూండగానే రాఘవరావు రానే వచ్చాడు.

"ఏం రాఘవరావు యీవేళ యింతాలస్యమైంది.?" అన్నా.

"ఆ అప్పుడే పరుచుకు కూర్చున్నావు. అదృష్ట వంతుడివిరా. చీకూ చింతా లేదు. ఇలా కిద్దామని బయలుదేరాను. వస్తూంటే వంటి వెధవాయి ఎలా పనిగట్టాడో తూటా వస్తావనిపించి. కాళ్ళే ఒక అణాతో వదులుకొచ్చేసరికి తల ప్రాణం తోకకి వచ్చింది." అని నిట్టూర్చాడు రాఘవరావు.

"తీసుకు రాలేకపోయావా? అయినా నీకు తోక కూడా వుంటేమిటిరా?" అన్నా నవ్వుతూ.

"ఆ! నీకన్నీ వేళాకోళమేరా భాయీ! ఒకళ్ళో ఇద్దరో బయల్దుదేరితే అప్పుడు తెలిసొస్తుంది" అన్నాడు రాఘవరావు నవ్వుతూ.

"తోక అంటున్నా వేమిటిరా?" అంటూవచ్చి కూర్చున్నాడు ప్రకాశం తన రాకని తెలియ జేస్తూ.

"ఆ యేముందిలే..." అని అంటూంటే లోపలనుంచి మా వరాలు మూడు కప్పులతో కాఫీ తీసుకువచ్చి మా ముందు పెట్టింది.

"అవునురా! యేముంటుంది. మనవాడికి కూడా ఒకరో ఇద్దరో బయలుదేరితే కాని యేమీ కలిసి రావు అంటున్నా!" అన్నాడు. రాఘవరావు ప్రకాశం ప్రశ్నకి జవాబుగా.

"వదరా మా చెల్లెమ్మ వరాలు దయ అలా వుంది" అన్నాడు బిగ్గరగా నవ్వుతూ ప్రకాశం. వరాలు కొద్దిగా కోపం తెచ్చుకుని సిగ్గుతో లోపలికి వెళ్ళిపోయింది.

"పిడికెళ్ళు కాలి! రా కూర్చో ఓ యెత్తు వేద్దాం అన్నా" ప్రకాశం చేసిన పిట్టకు నవ్వుతూ.

"ఏకైతే మనకెందుకు? అయినా ఎవడికో వచ్చిందని మనం యేడవటం యెందుకు?" అన్నా కొంచెం విరక్తిగా.

"అది కాదు.! వాడికే రావాలా లక్ష్మీ. నాలాటి వాళ్ళింతమంది. యీ ప్రపంచంలో బాధపడుతున్నారుగదా కనికీ మారకుండా..."

"నీవు కొని కట్టావా?" అని అడిగేడు రాఘవరావు ప్రకాశం కళ్ళల్లోకి చూస్తూ.

"ఏదీ! వెధవది కట్టడానికి ఆ మాత్రం పది రూపాయిలుంటే యీ యేడు పెందుకు?" అన్నాడు నెమ్మదిగా పెదివిరిచి.

"అవును ప్రకాశం నాకూ చాలాకాలంనుండి కట్టాలని వుంది. కాని యేమిటో దాని బాదర బందీ అంతా తెలిక యెప్పటికప్పుడేవురుకుంటూ వచ్చాను." అన్నాడు రాఘవరావు వీళ్ళైతే తను కట్టడానికి కుతూహలం కనబరుస్తూ.

"బాదరబందీ యేముందిరా? మా యింటి ప్రక్కనంతులో లేదూ వాడి కివన్నీ సర్వీసే. చూడ లేదు సాయంత్రంఅ కిళ్ళీకొట్టుముందు బల్లమీద కూర్చుని బ్రాకెట్లు కడుతూంటాడు.

"అవును వీమిటో వీటీలు వ్రాస్తూవుంటాడు రిక్షావాళ్ళ దగ్గర డబ్బులిచ్చుకుని."

"ఇంతకీ యెందుకొచ్చిన గొడవరా యిది."

"దాని కేముంది ఒక్క సంవత్సరం జాగ్రత్తగా వున్నామంటే చాలు ఆధమం ఆ యాభై వేలు మూడు లక్షలు చెయ్యొచ్చు. ఒక లక్ష వ్యాపారంలో తిరుగుతూన్న మిగతా రెండు లక్షలు నిలువ వేసి లక్షాధికారి అనిపించుకో వచ్చు.

"కాదోయి. ఆ లక్షతో ఫారిన్ పోయిరావాలనుకుంటున్నాను."

"ఏడినన్కట్టేవుంది. ఫారిన్‌పోయి డబ్బు తగ్గేసుకు రావటం తప్పిస్తే యేముంది. నేనో ఫీలింతియ్యానుకుంటున్నా. యీ రోజుల్లో ఏ చెత్త ఫీలింతినా చూచే వాళ్ళు లేకపోరు. యెలా గయినాదాని డబ్బు అది తెచ్చుకోగలదు."

ఇంకా యేమిటేమిటో పూహాసౌధాలు కట్టి చెప్తున్నారు. వాళ్ళింతసేపూను అక్కడ వున్నంగతే మరచిపోయిన రక్లేవుంది. ఏమిటేమిటో పంచవర్ష ప్రణాళికలు, దశ వర్ష ప్రణాళికలు తయారు చేస్తున్నారు. 'ఏమిటిరా' యీ గోల అనలు ధనం వస్తే, గిస్తే అప్పుడు చూస్తురుగాని అందా మనుకున్నా కాని శకున పక్షిలా ముందే నీ శంక యేమిటిరా అంటారేమోనని చచ్చినట్లు అలానే నోరు మూసుకుని కూర్చుండిపోయాను.

అలా చూస్తూండగానే చీకటి క్రమ్మివేసింది. రోజుకన్నా ఓ గంట ఆలస్యంగా లేచారు. వాళ్ళిద్దరూయీవేళ యింటికి వెళ్ళడానికి. ఇంకా ఆ పజిలు గూర్చే చర్చిస్తూ వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు.

అయినా ఒక్కసారిగా లక్షాధికారి కావాలని యెవరికుండదు. ఎంత నీతులు వల్లించే వాడికైనా కష్టపడకుండా వూరికే సిరివస్తాంటే మోకాలొడ్డి వాడివద్దుంటాడు. అనలు "ధనమూలం మిదం తం జగత్తు!" దాన్ని గూర్చేకదా యీ ప్రపంచంలో యిన్ని దుఃఖాలు, ఇన్ని కొట్లాటలు, పొచ్చులు దోపిడీలు. ధనాన్ని బట్టిగా వ్యక్తుల నిలువల్ని నిర్ణయిస్తుంది ప్రపంచం. అంటూ ఆలోచిస్తున్నవాడినల్లా వులిక్కిపడ్డా." అప్పుడే యె ని మిదయింది కాళ్ళు కడుక్కోండి!" అన్న వరాలు పిలుపుతో అనలు అప్పటికి కాని స్పృహనిమదయిందని తెలిసేలు.

"ఏమండి! మీరుకూడా కట్టకూడదండీ!" అంది వరాలు నెమ్మదిగా డబ్బీలోకివ దరంగం పావులు యెత్తుతూ.

"అయితే యిందాకటినుండి పిల్లగొడవంతా వింటూనే వున్నావన్నమాట." అన్నాడు నవ్వుతూ.

"ఏం వినగూడదా" అంది మూతి ముడుచుకుని.

"వినొచ్చు కాని. యీ పిచ్చి నీకూ పట్టకుండా అని."

"దాన్ని పిచ్చి అంటారా? అంత డబ్బు వస్తాంటే దాన్ని పిచ్చి అంటారా? పిచ్చి అనే వాళ్ళనే గాని..." అంది ఓరగా చూస్తూ వరాలు.

"అయితే నాకే పిచ్చి అంటావు" అన్నా.

"నేనలా అన్నానా! గుమ్మడికాయల దొంగ అంటే బుజాలు తడుముకోడం దేనికి" అంటూ వివసి లోపలికి పోయి దరంగపు బల్ల, డబ్బీ జాగ్రత్త పెట్టి చెంబు నీళ్ళు తెచ్చింది.

"అయితే నన్ను పజిలు కట్టి లక్షలు సంపాదించమంటావు" అన్నా నీళ్ళందుకుంటూ.

"మరి వూరికే యింటో కూర్చుండేకంటే చేసే దేముంది" అంది సాగదీస్తూ.

"ఇంతకీ నీ ఉద్దేశ్యం ఏమిటి? ఒక్కసారిగా నాకు లక్షరూపాయలొస్తే వంటినిండా ఏడువారాల నగలు తోడిగించుకుని నూకాలమ్మలా తయారవుదామనా?" అన్నా నవ్వుతూ.

"మరో యిన్ని నగలు చేయించినట్టు" అంటూ చేతిలో చెంబు అందుకుంది కొంచెం విసురుగా.

"అయితే అసలు పెట్టుకోవాలని వుందన్నమాట!" అన్నా.

"అయినా మీరు చేయించే అన్ని నగలూ మోసే ఒపిక లేదులెండి."అంది తువ్వాలందిస్తూ.

"అవును. అన్ని నగలు పెట్టుకుని అమ్మవారిలా తయారైతే చూచే ధైర్యంకూడా నాకు లేదు. ఇక పోతే మనకి లేదా పోదా. అంతసొమ్ము అన్యాయంగా మనకెందుకు. నే సంపాదించకపోయినా తాత సంపాదించిపెట్టిన 50 ఎకరాల సల్లం వుందిగదా! పైగా నువ్వొస్తూ వో పదివేలు తెచ్చావు. ఇంకేమి లోటు. ఐనా ఈ కట్టినవాళ్ళు కందరికీ వస్తుందనా?" అన్నా తువ్వాలామెకిస్తూ.

"ఏం రాదూ?" అంది అనూయకంగా.

"చూస్తూవుండు. అసలీకంపెనీల్లో నగం మోసం."

"అంటే?"

"ఏముంది. ఏదోవూళో యెవడికో బహుమతి వచ్చిందంటూ ప్రకటిస్తారు పిల్ల. తీరా వాకబు చేస్తే ఆ వూళ్ళో అసలెలాంటి వస్తే వుండదు."

"ఏమో అదంతా నాకు తెలీదు కానీ. మీకంత తెలుసుంటే పిల్ల కడుతూంటే చూస్తూ వూరుకున్నారే!" అంది కిల్ల త్రిప్పుతూ

"వూరుకోక యేంచేసేది. ఆ సమయంలో నే చెప్పినావాళ్ళనివరు. వాళ్ళంతట వాళ్ళకి తెలిసివస్తే కాని. అయినా చూస్తూవుండు. చిన్న గమ్మత్తు చేస్తా." అన్నా.

రోజూ సాయంత్రం చదరంగం ఆగిపోయింది. వాళ్ళిద్దరూ కనిపించడం మానివేశారు. ఏమిటో పరిశోధం అని రాఘవరావింటికి వెళ్ళాను.

చుట్టలాడ గుమ్మంలో కూర్చుని కుడుము పొట్టు పడుతోంది.

"ఏమండి మీ రాఘవ యీ మధ్యన ఖనిపించడం మానివేశాడు?" అన్నా.

"ఆ' నువ్వా నాయనా! రా! కూర్చో" అంది తెప్పల్ని బరువుగా ఎత్తి.

"వుంది" అన్నా కూర్చోడానికి తిరిక లేదని.

"ఏవ నాయనా! మూడీమధ్య కాస్త దారిలో పడ్డాడు.ఏదో కాస్త పుణ్యం పురుషార్థం అంటున్నాడు." అంది చేతులు పైకెట్టి.

"అంటే?" అన్నా నాకు సరిగా అర్థం కాక.

"ఏదో ఎప్పుడూ నాస్తికుడులానే తిరుగుతాడనుకున్నా! ఈ మధ్య కాస్త బుద్ధి తెచ్చుకున్నాడు. ఇదివరకు బాగేడు ప్రొద్దెక్కినా లేచి వాడు కాదు గదా! ఇప్పుడు పీకటుందనగానే లేచి స్నానం చేసి, చుడిగట్టుకుని ఒక అరగంట సుందరకాండ, భగవద్గీత పారాయణ చేస్తున్నాడు. మూడు రోజులనుంచీ." అంది ఆవిడ.

ఆమె యింకా యేమిటో మనవడి భగవద్భక్తి గూర్చి యింకా చెబుతూనే వుంది. అనలు విషయం అర్థం అయిందికదా అని.

"వస్తాను బామ్మగారూ" అనిచెప్పి స్టైకిలెక్కి తిన్నగా ప్రకాశం యింటికి పోనిచ్చాను బైకు.

ఇంటో లేదు గుళ్ళోకి వెళ్ళాడని తెలిసింది. రాత్రి మళ్ళీ వెళ్ళాను. . "యింకా యింటికి రాలేదు. ఈ రోజు గుళ్ళో ఏదో పురాణ కాలక్షేపం వుందని వెళ్ళారు." అని సమాధానం వచ్చింది.

ప్రొద్దున్న కనిపిస్తాడేమోనని మళ్ళీ వెళ్ళాను. వెళితే "ఇవేళ యేకాదశి గదా! యేదో అభిషేకం చేయిద్దామని వెళ్ళారు" అని మళ్ళీ సమాధానం వచ్చింది.

ఇక లాభం లేదని యింటి మొగం పట్టాను. వాళ్ళని తలుచుకుంటే నా కాశ్చర్యమేసింది. మొన్నటిదాకా గుడి ఛాయలకే పోనివాళ్ళు యిల్లా తయారయ్యారేమిటా అని.

మూడు రోజుల తర్వాత దర్శనం యిచ్చారు ఆ భగవద్భక్తులిద్దరూ.

చెవులో గన్నేరు పువ్వు, నుదుట అరంగుళం దళసరిని పిబూది పిండి కట్టుతో ఆవర శివాచారావై ప్రత్యక్షమయ్యారు ప్రకాశం.

నుదుట యింత గంధం కుంకుమతో తయారయ్యేడు రాఘవరావు.

ఒకడు శివభక్తుడు , యింకోడు విష్ణు భక్తుడు అనుకున్నా, తీరా అడిగితే రాఘవరావు సత్యనారాయణ మూర్తి అంటే తన కెక్కుడ గురిఅని నా చేతిలో యింత ప్రసాదం పెట్టాడు.

నా పారబాటుకు మనములోనే క్షమాపణ చెప్పుకుని చటుక్కున నోట్లో వేసుకుని నమలకుండానే మింగేశాను.నా కసలే సత్యనారాయణ ప్రసాదం అంటే యిష్టం. ఇష్టం యెవ్వరి కుండదు? తియ్యగా నెయ్యితోటి, ద్రాక్ష పళ్ళతోటి తయారై కమ్మగా వుంటుంది.

"ఆరెరే! నీకు ప్రసాదం తినటం కూడా చేతకాదా? కాస్త కళ్ళకద్దుకోకుండానే నోట్లో వేసుకుంటారా?" అన్నాడు అక్కడికేదో నేను ఘోర పరాధం చేసినట్లు సీరియస్‌గా మొగంపెట్టి యింక నాకు పుట్టగతుల్లేవన్నట్లు.

"ఆరెరే మరిచిపోయాను. అయినా తొలిగయినా లోపలికిపోయే కదా?" అన్నా నవ్వుతూ.

"యేదయితేయేం? కొంత గౌరవం భక్తీ వుండద్దూ. అన శీ ప్రసాదాన్ని భక్తిగలిగించినందుకే అన్ని అగచాట్లు పడాల్సివచ్చింది. ఆ రోజు" అంటూ కథ చెప్పడం ప్రారంభించేడు.

"ఆరె నాకు తెలుసురా ఆ కథ,అయితే యేం చెయ్యను ?" అన్నా.

"ఇదిగో యిది తీసుకుని పరిగా దులించు." అని మళ్ళీ వుండ యిచ్చాడు. యిది మరీ బాగుంది అని అతి జాగ్రత్తగా మూడు సార్లు కళ్ళకద్దుకుని నోట్లో వేసి మింగి,

"ఏమిటి కథ' అన్నాడు ప్రకాశంవైపు తిరిగి.

"ఏముంది యిప్పుడే వస్తున్నా శివాలయం నుండి. చూశావు!" అన్నాడు ప్రకాశం.

"అబ్బె ఏమీ చూడలేదు" అన్నా నవ్వుతూ.

"సంతోషించాం కాని, గుళ్ళకి వో స్వాములారు వచ్చారు. సాక్షాత్తు శంకరులట్లే వుంటారనుకో. ఆయన అసలు యెవరినైనా మొగం చూచి వున్నదున్నట్లు చెప్పేస్తాడు. నా చేయి చూచి నా కో మహా యోగం పట్టేలా వుందని చెప్పాడు. అయితే సప్తమ స్థానంలో శని ప్రవేశించి అడ్డు తగులుతున్నాట్ట. లేకపోతే యీపాటికే ఆ అదృష్టం పట్టవలసిందట. అందుకని రోజూ ఆయనకి— అంటే ఆ పీఠానికి— రూపాయి కాని దక్షిణ వెళ్లిస్తూ గుళ్ళో అభిషేకం చేయిస్తే అది తొలగిపోతుందట." అన్నాడు.

"అయితే స్వామివారిని సేవించి నవ్వవన్న మాట."

"ఆ! ఆయనలాటివాళ్ళు అసలెక్కడావుండరు. ఆయన రెండువందల యాభై యేళ్ళు హిమాలయ పర్వతాల మంచు శిఖరాల్లో దిగంబరిగా తపస్సు చేశాడట !"

"అయితే,ఇప్పుడు బట్ట కట్టుకుంటున్నాడా?" అన్నా నవ్వుతూ.

"పిడిశావు" అన్నాడు నవ్వుతూ.

"అయితే ఆయన కిప్పుడెన్ని సంవత్సరా లుంటాయి అంటావు?"

"అదే యెవరికీ తెలీదు. ఆయ నసలు నిత్య యౌవనుడు."

"అయితే యింకేమి లోటు..."

"అవును. ఆయన్ని చూస్తాంటే వళ్ళు పరవశపడుతుంది. ఆ ముఖ కాంతి, ఆ వాక్ప్రవాహం, ఆ తేజస్సు. ఆ...ఆ..." అలా యేమిటేమిటో అనేస్తున్నాడు.

"అయితే సరే అర్థమయింది!" అన్నా. యింకా వూరుకుంటే ఆ... ఆ... అంటూ అలా నోరు వెళ్ళ పెడతాడేమోనని.

అయినా యింకా చెబుతూనే వున్నాడు. యింతలోనే రాఘవరావు యింకో ప్రసాదం వుండ తన యింటో యియ్యరా అని చెప్పి, తనకేదో పనుందని వెళ్ళిపోయాడు.

దానితో మనవాడు కూడా ఆ స్వామివారి గూర్చి వుపన్యాసం ఆపుజేసి నా చేతులో యిన్ని పిళ్ళు కాదు, తీర్థం పోసి వెళ్ళిపోయాడు ప్రకాశం.

వరాలు వచ్చి నా చేతిలోని ప్రసాదం తీసుకుని అతి జాగ్రత్తగా మువ్వం మూడు సార్లు కళ్ళకద్దుకుని నోట్లో వేసుకుంది.

అనుకోకుండా జరిగిన యీనాటి వింత సంవాదం వాళ్ళ వేషం తలచుకుని ఆలోచిస్తూ, అలానే కూర్చోండి పోయాను.పిళ్ళంతా యిలా ఎలా మారిపోయారా అని. నాకు జ్ఞాపకం వున్నంతవరకు వీళ్ళదివరకెప్పుడూ గుళ్ళోకిపోయిన పాపాన పోలేదు. అయితే ఇంత తంటాలు తమ యోగంలో వుపడదానికేనా? వాళ్ళ సుతతుపడుకుంటే చేసే వచ్చింది. ఎంత పిచ్చి పనులు, రూపాయి పావలా అభిషేకంతో ఎన్ని లక్షి సంపాదించాలని.

రెండు నారాలనుండి సాయంత్రం చదరంగం ఆగిపోయింది. వాళ్ళిద్దరూ అటు వీ చాయలకి రావటం మానివేశారు. చదరంగంమాట పూర్తిగా మరిచిపోయా రనుకుంటా. రోజూ సామాన్యంగా రాఘవరావు దగ్గరనుండి సత్యనారాయణ ప్రసాదం అందుతూనే వుంది. ఈ మధ్య ఆ గుళ్ళో స్వాముల వారికి ప్రకాశం యింట్లో భిక్ష కూడా జరిగిందని, దానికి వాళ్ళ బామ్మ పూర్తిగా సహకారం అభించిందనికూడా తెలిసింది.

క్రమంగా మూడు ఆదివారాలు-అంటే 15 రోజులు- గడిచాయి. రాత్రి పడుకుంటుంటే పలికారాలు ప్రకటించే రోజు రేపే అని జ్ఞాపకం వచ్చింది. మనంమీద పడుకున్నా కాని నిద్ర యెందుచేతో రావటం లేదు. నా కిలా వుండిగదా యింక వాళ్ళిద్దరికి యెలా వుంటుందో అనుకున్నా క్షణం.

"ఏమండి! రేపే గదా ఫలితాలు తెలుస్తాయి?" అంది వరాలు అప్పుడే పని ముగించుకుని మంచి నీళ్ళ చెంబు నుంచ క్రింద పెడుతూ.

"ఊ! నీ కా ఆశ వదల్లేదన్న మాట!" అన్నా పైకి లేవబోతూ నాకూ పీకుతున్నా.

"ఎప్పుడూ యింతే!" అని మూతి ముడుచుకుని కూర్చుని.

"అయినా మన కెందుకు చెప్పు. ఇంత వుంది గదా తినడానికి. మనకింకెవరున్నారు చెప్పు. నువ్వు నేనూ గదా! యెంత తింటే తరుగుతుంది?"

"అవునులెండి" అంది సాగదీస్తూ.

"కాక మరేమిటి? మనం బెంగ పెట్టుకోటానికి పిల్లా పీచా?" అన్నా. అన్నానే కాని అప్పు తర్వాత నాలిక కరుచుకున్నా. యేం లాభం నోరు జారిన తర్వాత.

"అవునులెండి. మన మగతనం మనమే చెప్పుకోవాలి.!!" అంటూ అటు తిరిగి పడుకుంది.

నాకు చెంప చెళ్ళుమన్న ట్లయింది. అలానే ఆలోచిస్తూ పడుకున్నా. ఒక్కసారి ప్రపంచాన్ని తల్లుకుంటేనే సిగ్గు నిపించింది.

ఆ క్షణంలో ఎవరికీ తృప్తి అనేది లేదా అనిపించింది. ఎవరికో ఒకరికి యేదో లోటు. ఒకళ్ళు తిండికోసం ఏడిస్తే, మరొకరు బట్టకోసం, రెండూ వుంటే అందమైన పెళ్ళాం కోసం, పెళ్ళాం వుంటే పిల్లల కోసం. ఇలా ఇలా యీ ప్రపంచంలో యీ తృష్ణ వుంటూనే వుంటుంది.

అందరూ పైకి మామూలుగానే కనిపిస్తారు, లోలోపల ఎన్ని అగాధాలువున్నా. ఇవన్నీ అగ్ని పర్వతాలు, కదిపితే ఒక్కసారి భళ్ళుమని లావా చిమ్ముతాయి.

అలా ఆలోచిస్తూనే పడుకున్నా.

నాకు నిద్ర పట్టకుండానే తెల్లవారింది. బద్ధకంగా లేచి కాల కృత్యాలు తీర్చుకుని కాఫీ తీసుకుంటూ పసారాలో వాలు కుర్చీలో కూర్చున్నాను. వగర్చుకుంటూ కంగారుగా వచ్చాడు వాలాత్తుగా రాఘవరావు. అతన్ని చూచి ఆశ్చర్యపోయా. కూర్చోమని చెప్పి కాఫీ తీసుకోమన్నా.

"వద్దు. ఇంకా పూజ కాలేదు" అన్నాడు.

"అయితే!" అన్నా అర్థం కాక.

"పూజయితే గాని కాఫీ ముట్టుకోనని దీక్ష పట్టాను."

"దానితేంటి గాని యింతలో పరుగు పరుగున వచ్చావేమిటి?"

"అవును యీ రోజేగా మా పజిలు ఫలితాలు తెలిసేది.?"

"అవును. అయితే యింత కంగారు దేనికి? మధ్యాహ్నంగా పేపరు వచ్చేది."

"అది కాదు. నాకు అదోలా వుంది"

"అంటే?"

"నిన్న రాత్రి ఓ కల వచ్చింది."

"ఏం వస్తుందితే! ఓ లక్ష గ్రహప్రాగులొచ్చి నట్లు అది అరవై లక్షలప్రైజొచ్చి చూశావా?"

"అదికాదోయి తెల్లవారుఝామున నిద్రలో దాంతో సరాసరి లేచి యిక్కడికొచ్చా."

"అయితే యింకా ఏగా రావచ్చు. తెల్లవారే సమయంలో వచ్చే కలలు నిజమవుతాయంటారు" అన్నా నవ్వుతూ.

"అందుకే యిలా వచ్చింది. కల పూర్తిగా చిను. డబ్బు వచ్చినట్లు, అది ప్రకాశం అందుకున్నట్లు."

"అవును."

"అదే. అందులో నాకు నగం వాటా యివ్వక కావలిస్తే పదివేలు తీసుకో నీ పది రూపాయలకి అన్నట్లు వచ్చింది. దానితో వులిక్కిపడి లేచి చూస్తే మంచంమీద వున్నాను. అప్పటినుంచి నా కేమిటో భయంగా వుంది."

"భయం దేనికోయి. మీరిద్దరూ నిన్నటిదాకా కలిసే వున్నారుగదా? రోజూ యిద్దరూ కలిసే గుడికి వెళ్ళి వస్తున్నారు గదా? అంతదగా వేస్తాడని యెలా అనుకొంటున్నావు. పైగా భగవద్భక్తులు కూడా!"

"అలా అనకు. డబ్బు చూస్తే ఆ భగవంతుడికే బుద్ధి మారొచ్చు. డబ్బు పాపిష్టిది."

"అయితే యేం చేద్దాం.?"

"వాణ్ణి కూడా పిలిచి ఓ కాగితం వ్రాయించి పుచ్చుకోవడం మంచిది."

"పుచ్చుకుంటే మాత్రం వుపయోగ మేమిటి? సామాన్య కాగితం మీద వ్రాసింది కోర్టులో చెల్లుతుందా యేమన్నానా? అయినా నే వున్నాగా!" అని నర్దిచెప్పి పంపించేసి అలా పొష్టాఫీసుకు బయలుదేరా.

రాఘవరావు మనస్తత్వం తలుచుకుంటే నాకాశ్చర్యం వేసింది.యేమీ అరమరికే లేకుండా యింతకాలం వున్నారే! ఒకరి నొకరు ఎప్పుడూ అనుమానించవలసిన అవుసరం కలుగలేదే? కాని యేమిటీ వేళ. నిన్నటిదాకా యిద్దరూ కలిసే పూజలు, పునస్కారాలు చేసేవారు. ప్రాణంగా యిద్దరూ ఒక్కరై తిరిగారు. అయినా ఒక్క రాత్రిలో యింత మార్పా? ధనం ఎంత విచిత్రమైన పనులు చేస్తుంది?

మధ్యాహ్నం ఒంటిగంటయింది. భోజనం ముగించి తాపీగా సిగరెట్టు ముట్టించి ఇంజీలో కూర్చున్నా.

"ఇంకా పేపరు రాలేదాండి" అని అప్పుడే రెండుసార్లడిగింది వరాలు ఎక్కిపాడి అంటిస్తూ.

"అయినా వాళ్ళకి లేని కంగారు నీ కెక్కువయిందేమిటి?" అన్నా వరాలు వైపు తిరిగి.

ఆమె యేమీచెప్పబోతూ గుమ్మంలో రిక్షా ఆగడంచూచి ఆగిపోయింది.నేనూ అలా చూశాను. చేతిలో టెలిగ్రాం కాగితంతో పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వస్తున్నాడు ప్రకాశం.

"కంగ్రాచ్యులేషన్స్" అన్నా నవ్వుతూ.

"ఇంకా కంగ్రాచ్యులేషన్స్ ఎందుకోయి. అభిషేకం చేయించిన ఫలితం వూరికే పోతుందా? అయినా ఆ మహానుభావుడు స్వాములవారు చెప్పింది తప్పుతుందా? ఓ లక్ష రూపాయలు. మళ్ళీ సెకండు, తర్డు కాదు. ఫస్ట్ ప్రయిజు" అన్నాడు పొంగిపోతూన్న సంతోషాన్ని ఆపుకోడానికి ప్రయత్నిస్తూ.

కాఫీ తీసుకువచ్చి యిచ్చింది వరాలు. నగం నగం త్రాగి తన గురువును గూర్చి, తను చేసిన అభిషేకాల గూర్చి యింకా వాగేస్తున్నాడు.

"అయితే డబ్బు ఎప్పుడు వస్తుంది?" అన్నా నవ్వుతూ.

"అదేంలే దిందులో ప్రథమ బహుమతి లక్ష రూపాయలని మాత్రం వ్రాసుంది" అన్నాడు.

"మరి రాఘవరావుకు కూడా తెలిసిందా" అన్నా.

"ఆ! తెలుస్తుందిలే! యిక్కడికి వస్తాడు కదా! అదే తెలుస్తుంది" అన్నా దడవి కేమీ సంబంధం లేనట్లు.

"ఏమీ అతనుకూడా భాగస్వామి కాదా! కలు రంపలేకపోయావా ?" అన్నా ఇలా మాట్లాడుతున్నా డేమిటవి.

"కావచ్చు! అయినా నిన్నొక్కటడుగుతాను యేమీ అనుకోకుండా వుంటావా?" అన్నాడు వేంకేసి చూస్తూ.

"అనుకోడానికేముంది!" అన్నా నాకేం అర్థం కాక.

"కష్టపడి పజిలు పూర్తిచేసింది నేనుగదా! ఆ అంకెలన్నీ పూర్తిచెయ్యడానికి యెంత బ్రెయిన్ వుండాలంటావ్" అన్నాడు.

"కావచ్చు" అన్నా యింకేమీ తోచక.

"ఒకటి చెప్పు. పజిలు నెగ్గడం సరిగా పూర్తి చెయ్యడంమీద ఆధారపడి వుందంటావా ? ఒకవేళ తప్పుగా పూర్తిచేస్తే అసలు నెగ్గడం, ప్రయిజు రావడం వుండదు కదా?" అన్నాడు ఆతని కళ్ళల్లోకి చూస్తూ.

పిజానికి అతను చెప్పింది నిజమే నపించింది. అయినా: అతనికి ఉద్దేశం పూర్తిగా అర్థంకాక ఆతని కళ్ళల్లోకి చూశాను.

"అందుకే నా ఉద్దేశం ఈ డబ్బుమీద పూర్తి అధికారం నాకే వుండవి అంటున్నా" నన్నాడు నిక్కచ్చిగా. అతనికేసి చూశాను.

మొగం అటు త్రిప్పుకున్నాడు యేమిటో దీక్షగా చూస్తున్నవాడల్లే.

"అయినా రాఘవరావుకదా డబ్బు కట్టింది. అసలు డబ్బు కట్టడం లేకపోతే అసలీ పజిలు వుండదు కదా"

"కాకా వుమ్మ.

"కావచ్చు. రాఘవరావిచ్చింది అప్పుగా పది రూపాయలు. నువ్వు పది రూపాయలు ఎక్కడైనా దొరుకుతాయి" అన్నాడు తనప్పుడే లక్షాధికారి అయినట్లు. ఆ పది రూపాయలు తనకంత నీచమైనట్లు. అసలా పది రూపాయల కోసమేగా ఆవేళ అంత అవస్థ పడ్డది. ఆ విషయం పైకి అందామనుకున్నా.కాని బాధపడతాడని వురుకున్నా.

అంతలోనే రాఘవరావు వచ్చాడు నెమ్మదిగా చేతిలో పేపరుతో. వచ్చి నెమ్మదిగా కూర్చుని.

"సారీ బ్రదర్! మన కెక్కడిదిరా అదృష్టం. ఎవడో కొట్టేశాడు. ఎవడో తెలివిలో ప్రైజు వర్కరట." అన్నాడు పేపరు ప్రకాశం ముందు పడేస్తూ. చిరునవ్వు నవ్వుతూ. యీ రాఘవరావేనా ఇంత స్వేచ్ఛగా చిరునవ్వులో మాట్లాడుతూంటా? ప్రొద్దున్నేగా తనపోటి స్నేహితుణ్ణి నమ్మలేనన్నాడనిపించింది యిప్పుడు రాఘవరావుని, అతని చిరునవ్వుని చూస్తూంటే.

కాని ప్రకాశానికా గందరగోళ మేమీ తెలీదు. తనింకా లక్షాధికారినే అనుకుంటున్నాడు కాబోలు పేపరుతీసి చూశాడు. ఆకాశంమీంచి క్రింద పడ్డంత పనైంది. పిచ్చు ప్రయిజెవడిదో! ప్రైజు వర్కరిది. తనకు మిగిలింది శూన్యం. అనవసరంగా తన నైజం బయటపడిందని కాబోలు నాకేసి చూడడానికి కూడా బిడియపడుతూ అలా తల వంచుకు కూర్చున్నాడు.

నేను నవ్వుతూ వరాలువైపు చూశాను. ఆమెకి యేమీ అర్థం కాలేదు. అంతా యింద్రజాలంలా వుంది. ఇంతసేపటినుండి యీ సంభాషణంతా వింటూ అలా ఆశ్చర్యపోయి వుండిపోయింది.

"ఇందులో యేదో మోసం వుంది. నన్నడిపించడానికి టెలిగ్రాం యిచ్చేందెవరు?" అన్నాడు ప్రకాశం. రాఘవరావిచ్చింది అప్పుగా పది రూపాయలు. నువ్వు పది రూపాయలు ఎక్కడైనా దొరుకుతాయి" అన్నాడు తనప్పుడే లక్షాధికారి అయినట్లు. ఆ పది రూపాయలు తనకంత నీచమైనట్లు. అసలా పది రూపాయల కోసమేగా ఆవేళ అంత అవస్థ పడ్డది. ఆ విషయం పైకి అందామనుకున్నా.కాని బాధపడతాడని వురుకున్నా.

అంతలోనే రాఘవరావు వచ్చాడు నెమ్మదిగా చేతిలో పేపరుతో. వచ్చి నెమ్మదిగా కూర్చుని.

"సారీ బ్రదర్! మన కెక్కడిదిరా అదృష్టం. ఎవడో కొట్టేశాడు. ఎవడో తెలివిలో ప్రైజు వర్కరట." అన్నాడు పేపరు ప్రకాశం ముందు పడేస్తూ. చిరునవ్వు నవ్వుతూ. యీ రాఘవరావేనా ఇంత స్వేచ్ఛగా చిరునవ్వులో మాట్లాడుతూంటా? ప్రొద్దున్నేగా తనపోటి స్నేహితుణ్ణి నమ్మలేనన్నాడనిపించింది యిప్పుడు రాఘవరావుని, అతని చిరునవ్వుని చూస్తూంటే.

కాని ప్రకాశానికా గందరగోళ మేమీ తెలీదు. తనింకా లక్షాధికారినే అనుకుంటున్నాడు కాబోలు పేపరుతీసి చూశాడు. ఆకాశంమీంచి క్రింద పడ్డంత పనైంది. పిచ్చు ప్రయిజెవడిదో! ప్రైజు వర్కరిది. తనకు మిగిలింది శూన్యం. అనవసరంగా తన నైజం బయటపడిందని కాబోలు నాకేసి చూడడానికి కూడా బిడియపడుతూ అలా తల వంచుకు కూర్చున్నాడు.

నేను నవ్వుతూ వరాలువైపు చూశాను. ఆమెకి యేమీ అర్థం కాలేదు. అంతా యింద్రజాలంలా వుంది. ఇంతసేపటినుండి యీ సంభాషణంతా వింటూ అలా ఆశ్చర్యపోయి వుండిపోయింది.

"ఇందులో యేదో మోసం వుంది. నన్నడిపించడానికి టెలిగ్రాం యిచ్చేందెవరు?" అన్నాడు ప్రకాశం. రాఘవరావిచ్చింది అప్పుగా పది రూపాయలు. నువ్వు పది రూపాయలు ఎక్కడైనా దొరుకుతా